18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల






ఒంగోలు నగరంలోని టిటిడి ఫంక్షన్ హాలులో జరిగిన యుటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభలో పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

# భావితరాల మార్గదర్శకులు ఉపాధ్యాయులు

## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ సన్మాన సభలో మంత్రి స్వామి, మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: విద్యార్థులకు భావితరాల మార్గదర్శకులుగా ఉన్నతమైన బాటలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులదేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సూచించారు. ఆదివారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాంబాబు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి స్వామి, ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ పాల్గొన్నారు. మంత్రి స్వామి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైందని, మన కొండేపి నియోజకవర్గ పరిధిలో రాంబాబుకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం ఆనందదాయకమన్నారు. తల్లిదండ్రుల కంటే పిల్లలు ఎక్కువ సమయం ఉపాధ్యాయులతోనే గడుపుతారని, క్రమశిక్షణతో కూడిన ఉన్నతభావాలు ఉండేలా విద్యావంతుల్ని తయారు చేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని తెలియజేశారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను ఉన్నతమైన మార్గాల్లో నడిపించాలన్నారు. అనంతరం మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ అర్హునికే రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిందన్నారు. ఉపాధ్యాయ సమస్యలపై తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ సానుకూలంగా స్పందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కత్తి శ్రీనివాసులు, ఆవుల శ్రీనివాసరావు, బీసీఈబి కార్యదర్శి మర్రిబోయిన శ్రీనివాసులు, మండల పార్టీ అధ్యక్షులు వేల్పుల సింగయ్య, ఒంగోలు పార్లమెంట్ న్యాయ విభాగం అధ్యక్షులు సన్నెబోయిన శ్రీనివాసులు, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు బంధుమిత్రులు పాల్గొన్నారు.





# ఏ విద్యార్థికి హాల్ టిక్కెట్లు నిరాకరించరాదు: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల కారణంగా ఏ విద్యార్థికి హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాకుండా నిరోధించడం చేయరాదని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారీయ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఏ డిగ్రీ, ఇంటర్మీడియట్ కళాశాలలలో అయినా విద్యార్థులకు హాల్ టిక్కెట్లు నిరాకరించడం, తరగతులకు లేదా ప్రాక్టికల్ పరీక్షలకు హాజరుకాకుండా నిరోధిస్తే సంబంధిత కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల ఫీజు చెల్లించకపోవడం వల్ల కొంతమంది డిగ్రీ, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థులకు సర్టిఫికెట్లను ఇవ్వకపోవడం, వారిని పరీక్షలను రాయనీకపోవడం జరుగుతోందని తమ దృష్టికి వచ్చిందన్నారు. విద్యార్థుల సర్టిఫికెట్లను ఎలాంటి హోల్డ్ చేయకూడదని ప్రభుత్వం గైడ్‌లైన్స్ ఇచ్చిందని, ఎవరైనా కళాశాలల ప్రిన్సిపాల్స్ విద్యార్థుల సర్టిఫికెట్లను హోల్డ్ చేయడం చేస్తే సంబంధిత కళాశాలను బ్లాక్ లిస్టులో పెట్టడం, వారిపై జరిగే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఫీజును కళాశాలల అకౌంట్లలోకి జమ చేయడం జరుగుతుందని జీవో ఇవ్వడం జరిగిందని, కళాశాలకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ కళాశాలలోనూ విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులు పెట్టరాదని సూచించారు.

# వాసన్న నోరు అదుపులో పెట్టుకో

## జగనన్నను విమర్శిస్తే నీ స్థాయిని దిగజారుస్తాం
## నీ రాజకీయ భవిష్యత్తు కోసం జగనన్నపై అసత్య ఆరోపణలు
## ఎమ్మెల్సీ పదవి కోసం దిగజారుడు విమర్శలు సిగ్గుచేటు
## మీడియాతో ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎవరో మెప్పుకోసం జగనన్నపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం సరికాదు, నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలి, లేదంటే నీ స్థాయి దిగజారుస్తామని వైసిపి ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి




బాలినేని శ్రీనివాసరెడ్డిని హెచ్చరించారు. ఆదివారం ఒంగోలులోని వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలినేనిపై విమర్శలు గుప్పించారు. జగన్మోహన్‌రెడ్డి వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలని ఎవరు చూసినా వారి పతనానికి నాంది అన్నారు. వాసన్నను వైసిపి పార్టీ హక్కును చేర్చుకొని ఎంతో గౌరవించిందని గుర్తు చేశారు. బాలినేని అబద్ధాలు మాట్లాడటం చూస్తుంటే అబద్ధాలు కూడా ఇంత గొప్పగా మాట్లాడగలరా అనిపిస్తుందన్నారు. యూనిట్ ధర రూ.4.50లతో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ఒప్పందం చేసుకుంటే, జగన్ సిఎం అయినా తర్వాత యూనిట్ ధర రూ.2.48లకే ఒప్పందం చేసుకున్నారన్నారు. బాలినేని వాళ్ళ మెప్పు పొందటానికి ఇలా మాట్లాడి ఉంటారన్నారు. జగన్‌ను విమర్శిస్తే పార్టీలో మెచ్చుకుంటారు అని ఆయన దిగజారి మాట్లాడుతున్నారు. బాలినేని మరీ ఇంతలా దిగజారి పోతాడని ఊహించలేదన్నారు. ఎమ్మెల్సీ కోసం ఇప్పటికే కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారని అనుకుంటున్నారు. మీరు మంత్రిగా ఉన్నపుడు మంచి జరిగితే అందరికీ చెప్పాలి, సెకి నుంచి లెటర్ వచ్చినప్పుడు మీరు సంతకం పెట్టిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. రెండుసార్లు ఒప్పందాలపై సంతకాలు పెట్టి ఇప్పుడు అర్ధరాత్రి నన్ను సంతకం పెట్టామన్నారని చెప్పటం బాధాకరం అన్నారు. క్యాబినెట్‌లో కొన్ని అంశాలు టేబుల్ అజెండాగా వస్తాయి, క్యాబినెట్ సభ్యుల ఆమోదంతో తీర్మానాలు అవుతాయని అందరికీ తెలుసు అన్నారు. ఏ కుటుంబం అయితే రాజకీయంగా ఈ స్థితికి తీసుకువచ్చిందో వారిపైనే విమర్శలు చేస్తున్నారు.

బాలినేని గతంలో తనకు స్వేచ్ఛ లేదని చెప్పటం సరికాదని,





# ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండాలి: మాజీ మంత్రి శిద్దా

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: కార్తీక వనభోజనాల్లో భాగంగా ఆర్యవైశ్యులు పులిపాడు శివాలయం వద్ద వనభోజనాలు నిర్వహించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు హాజరయ్యారు. శివాలయంలోని శివపార్వతులకు శిద్దా రాఘవరావు దంపతులు పూజలు చేశారు. ఈ సందర్భంగా శిద్దా రాఘవరావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అందరూ కలిసికట్టుగా ఉండి సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. ఎవరికి ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు. శిద్దా రాఘవరావు దంపతులు ఆర్యవైశ్యులతో కలిసి వనభోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కోట హనుమంతరావు, దర్శి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భూమా సుబ్బారావు, మాజీ అధ్యక్షులు సూరే చిన్న సుబ్బారావు, బొగ్గరపు సుబ్బారావు, అచ్యుత ప్రకాష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కమ్మ వారి సేవా సంఘం సేవలు అభినందనీయం: ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

8 లో..

## అభయ ఆంజనేయ విగ్రహ ప్రతిష్ట 16 రోజులు పండగ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం త్రవ్వ కాలువ సమీపంలోని శ్రీ రాజ్యలక్ష్మి నగర్ మెయిన్ రోడ్డులో కాలనీ వాసుల ఆధ్వర్యములో శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట జరిగింది. ప్రతిష్ట జరిగి 16 రోజుల పూర్తయిన సందర్భంగా కాలనీ వాసులు 16 రోజుల పండుగ ఉత్సవం జరిపించారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారికీ గో పూజ తో మొదలయి పంచ అమృత సహిత వివిధ సుగంధ ద్రవ్య, వివిధ పళ్ళ రసములతో శాస్త్రోక్తంగా అభిషేకం జరిపించారు. శ్రీ రాజ్యలక్ష్మి నగర్ వాసులు, ఇతర భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాన్ని విజయవంతంగా జరిపించారు. కార్తీక మాసం పురస్కరించుకొని సాయంత్రం కార్తీక దీపోత్సవం నిర్వహించారు. బాపట్ల ప్రజలందరూ వచ్చి స్వామి వారిని దర్శించి స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు శ్రీ రాజ్యలక్ష్మి నగర్ కాలనీ కమిటీ సభ్యులు.

## ఐటిడిపి అధ్యక్షుని జన్మదిన వేడుకలు



రేపల్లే, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఐ. టిడిపి అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ పుట్టినరోజు సందర్భంగా రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో రేపల్లె పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గోగినేని పట్టాభి రామ రావు, సత్యనారాయణ, రేపల్లె నియోజకవర్గ ఐ టిడిపి అధ్యక్షులు బొర్రా సూర్య రాజు.రేపల్లె టౌన్ ఐ టిడిపి అధ్యక్షులు వెనిగళ్ల శివ సుబ్రహ్మణ్యం.నిజాంపట్నం మండల ఐ టిడిపి అధ్యక్షులు పరిశ నాగ కిషోర్,చెరుకుపల్లి మండల ఐ. టిడిపి అధ్యక్షులు అలుమోలు దుర్గ రెడ్డి,నగరం మండల ఐ. టీడీపీ అధ్యక్షులు జూజారి బాల నరేష్,రేపల్లె రురల్ మండల ఐ టీడీపీ అధ్యక్షులు వర్రే శివరాం,అవనిగడ్డ కోడూరు మండల ఐ టిడిపి అధ్యక్షులు వేములపల్లి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో జనసేనాని మార్క్: కారుమూరి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మహారాష్ట్ర ఎన్నికల్లో ప్రచారం నిర్వహించిన 5 నియోజకవర్గాల్లో బీజేపీ అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలిచారన్నారు బాపట్ల జనసేన యువ నాయకుడు కారుమూరు ఆంజినేష్. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా షోలాపూర్, పుణె, డెగ్లూర్, లాతూర్, బల్లార్ పూర్ లో పవన్ కల్యాణ్ ప్రచారం నిర్వహించారు. పవన్ పర్యటించిన పుణె, షోలాపూర్, బల్లార్ పూర్, డెగ్లూర్, లాతూర్ నియోజకవర్గాల్లోని బీజేపీ అభ్యర్థులు విజయకేతనం ఎగరేసారని. తెలుగు ప్రజలు అధికంగా ఉండే అసెంబ్లీ స్థానాల్లో పవన్ కల్యాణ్ పర్యటించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో పవన్ మార్క్ కనిపించిందని బాపట్ల జనసేన శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. పవన్ పర్య టించిన ప్రాంతాల్లో ఆయన ఛరిష్మా పని చేసిందని అన్నారు.

# పేద కాపు విద్యార్థులకు పురస్కారాలు: తాండ్ర



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో జరిగిన వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు.బాపట్ల నియోజకవర్గం లో ఉన్న పేద కాపు విద్యార్థులకు షుమారుగా 19 లక్షల రూపాయల విద్యా పురస్కారాలు అందించి ప్రోత్సహించడం అభినందనీయం అని నల్లమోతువారిపాలెం ఎంపీటీసీ సభ్యులు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అన్నారు. బాపట్ల నియోజకవర్గం సూర్యలంక సముద్రతీరాన కార్తీకమాసం పురస్కరించుకొని కాపు సేవా సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి సీనియర్ రాజకీయ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త మాజీ శాసన మండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన పలువురు వైద్యులు, వివిధ హోదాలలో పని చేస్తున్న ఉద్యోగులు, రాజకీయ నాయ కులు, కాపు పెద్దలు సంఘీయులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, పురస్కారాలు అందుకున్న విద్యార్థిని విద్యార్థులు వివిధ హోదాలలో సభలో ఆసీనులైన పెద్దలను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్ర మంలో కాపు సేవా సంఘం అధ్యక్షు లు ఇక్కుర్తి శ్రీనివాసరావు, కాపు సంఘం పెద్దలు పి భాస్కర రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ నరాల శెట్టి ప్రకాష్, జనసేన నియోజక సమన్వయకర్త నామన శ్రీమన్నారాయణ, కాపు పెద్దలు అంబటి మురళీ, కాకినాడ ఎక్సైజ్ కమిషనర్ చైతన్య మురళీ, గుంటూరు, చీరాల, బాపట్లకు చెందిన వివిధ హాస్పిటల్స్ కు చెందిన ప్రముఖ వైద్యులు, గుండ్రెడ్డి సత్యనారాయణ, పాలెం సుబ్బారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వనసమారాధనలతో గ్రామాల్లో ఐకమత్యం



రేపల్లే, మేజర్‌న్యూస్: కార్తీక వన సమారాధన ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఐకమత్యం పెంపొందుతుందని రేపల్లె జనసేన నాయకులు కమతం సాంబశివరావు అన్నారు. ఆదివారం బాపట్ల జిల్లా రేపల్లె మండలం ఉప్పూడి గ్రామంలో శ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం నందు, భవాని భజన భక్త బృందం నిర్వహించిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో కమతం సాంబశివరావు కమతం విజయ కుమారి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత కమతం సాంబశివరావు విజయకుమారి దంపతులు ఉసిరి చెట్టుకి పూజలు చేసిన అనంతరం అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కమతం మాట్లాడుతూ కార్తీక మాసంలో వన సమారాధన ఏర్పాటు చేసుకోవడం వల్ల గ్రామాల్లో ఐకమత్యం పెరుగుతుందన్నారు. దేవాలయ ఆవరణలో వన సమారాధన నిర్వహించడం వల్ల ప్రజల్లో భక్తి భావం స్నేహ భావం పెరుగుతుందన్నారు. ప్రజలంతా ఐకమత్యంతో ఒకరికొకరు కలసి మెలసి జీవించడానికి దోహదం చేస్తాయన్నారు. గ్రామంలో ఉండే ప్రతి వీధి నుండీ మహిళలు చిన్నారులు వృద్దులు తరలివచ్చి స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దామెర్ల రాజారావు దామెర్ల గంగాభవాని, యార్లగడ్డ శివకుమారి, పి వెంకట సుబ్బమ్మ, టి సునీత, దామెర్ల పద్మావతి, దామెర్ల రమాదేవి, యార్లగడ్డ భారతి, తోట పద్మజ, తోట కృష్ణకుమారి, ఎన్ నాగమల్లేశ్వరి, ఓడా విజయ, అల్లం శెట్టి శివ, తోట కార్తిక కందుల బ్రహ్మాచింతరాజు సఫవత్ బాలాజీ నాయక్ కమతం పోతురాజు బర్మా గంగాధర్ గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# పాత ఇనుప దుకాణంలో అగ్నిప్రమాదం



అద్దంకి, మేజర్‌న్యూస్: పాత ఇనుప దుకాణంలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ సంఘటన పట్టణంలోని భవాని సెంటర్ సమీపంలో ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. అగ్నిమాపక అధికారి వెంకట్రావు అందించిన సమాచారం మేరకు ఇనుప రేకుల షెడ్డు తొలగించే క్రమంలో వెల్డింగ్ చేస్తుండగా చెలరేగిన మంటలు ఎగిసి పడి పక్కనే ఉన్న పాత ఇనుప దుకాణంలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నిఘా కెమేరాలతో సహా రెండు లక్షల విలువైన వస్తువులు అగ్నికి ఆహుతి అయ్యాయి.నామ్ ఎక్స్ప్రెస్ రహదారిపై దామావారిపాలెం సమీపంలో షేక్ షాజహాన్ పాత ఇనుప దుకాణం నిర్వహిస్తున్నారు. పాత ఇనుప సామాన్ల తోపాటు అట్టపెట్టెలు కూడా కొనుగోలు చేస్తుంటారు. ఇలా సేకరించిన వాటిని ఒకేసారి లారీల్లో ఎత్తి తరలిస్తుంటారు. ఈనేపథ్యంలో పాత ఇనుప సామాను దుకాణం ఎదుట గల రేకుల షెడ్ ను యజమాని తొలగిస్తున్నారు. వెల్డింగ్ యంత్రాలతో వాటిని తొలగించే క్రమంలో నిప్పురవ్వలు ఎగిసి పడ్డాయి. అవికాస్తా లోపలవైపు గల పాత ఇనుపదుకాణంలోని అట్టలపై పడటంతో అగ్నిప్రమాదం సంభవించింది. దట్టంగా పొగ కమ్ముకునేంత వరకు ఎవరూగమనించలేదు. ఒక్కసారిగా మంటలు ఎగిసి పడటంతో స్థానికులు అద్దంకి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. సిబ్బందితో కలిసి రంగ ప్రవేశంచేసిన అగ్నిమాపక అధికారి జీ వెంకట్రావు మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. దుకాణ యజమాని ఫిర్యాదు మేరకు రూ.రెండు లక్షల వరకు నష్టంసంభవించినట్లు ఆయన వెల్లడించారు.

## విశ్వబ్రాహ్మణ కార్తీక వనసమారాధన



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: విశ్వబ్రాహ్మణ కాలనీలో శ్రీ గోవిందమాంబ సమేత మధ్య రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో కార్తీక మాస సందర్భంగా ఆదివారం శ్రీ కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి కి, ఉసిరి చెట్లకు పూజలు నిర్వహించి వన సమారాధన నిర్వహించారు. అనంతరం వాస్తు సిద్ధాంతి మారెళ్ళ పోతులూరి వీర బ్రహ్మాచారిని ఆలయ కమిటీ ఘనంగా సత్కరించారు. విశ్వబ్రా హ్మణ సంఘం అధ్యక్షులు వెదురుపర్తి లక్ష్మణామూర్తి, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కటలి జగదీష్, సెక్రటరీ చిత్తరంజన్ శర్మ, ప్రభాకర్ విశ్వకర్మ, సుబ్బారావు, సంఘ సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

## బిక్షదాత మన్నేపల్లి సాయికి అభినందనలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురంలోని పామూరు రహదారి నందుగల అయ్యప్పస్వామి దేవస్థానం నందు అయ్యప్ప, శివ, గోవిందా, ఆంజనేయ, భవానీ మాల ధారణ స్వాములకు ఆదివారం మండల టిడిపి ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు కుమారుడు మన్నేపల్లిసాయి పుట్టినరోజు సందర్భంగా భిక్ష ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మన్నేపల్లి సాయిస్వామిని కుటుంబసభ్యులను పలువురు స్వాములు అయ్యప్పస్వామి పీఠం శేషవస్త్రంతో సత్కరించి ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. చిరంజీవి సాయిస్వామికి మాలధారణ స్వాములు పలువురు అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వాములు, నాయకులు, అభిమానులు ఉన్నారు.

## భాగ్యనగరంలో బిఎఫ్‌ఏ సందడి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు తమ్మన మల్లికార్జున ఉన్నత పాఠశాలలో విద్యన భ్యసించి ఉన్నత స్థానాల్లో స్థిరపడిన విద్యార్థులు అందరూ(బి ఎఫ్ ఏ) భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్‌గా ఏర్పడి గత కొంత కాలంగా భట్టిప్రోలులో పలు సేవా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు.ఈ క్రమంలో అసోసియేషన్ మిత్రులందరికీ హైదరాబాద్ లో కార్తీకమాసం సందర్భంగా వన సమారాధన మరియు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు పూర్వ విద్యార్థులు పలువురు కలుసుకొని తమ పూర్వ స్నేహితులతో మనసారా మనసు విప్పి సంభాషించుకున్నారు. మ్యూజికల్ చైర్స్,అంత్యక్షరి వంటి ఆటపాటలతో తమ చిన్న నాటి రోజులను గుర్తు చేసుకు న్నారు. హైదరాబాద్ సంజీవయ్య పార్క్ లో జరిగిన ఈ కార్యక్ర మంలో అసోసియేషన్ అధ్యక్షులు. గోపీనాథ్,కార్యదర్శి కొన్నిపాటి సత్యనారాయణ, సభ్యులు బొలిశెట్టి జయ బాబు,బొలిశెట్టి శ్రీనివాసరావు, దొంతు ఆదినారాయణ,కోన రవికుమార్,మాచర్ల వెంకటేశ్వరరావు,వంగర రాంప్రసాద్ తదితరులు పాల్గొని సందడి చేశారు.

## అక్రమ మద్యం పట్టివేత, మహిళ అరెస్ట్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం పెరలి గ్రామం లో అక్రమ మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి అని పక్క సమాచారంతో బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ పాలపర్తి గీతిక ఆదేశాల మేరకు ఎస్సై దేవర ప్రభుదాసు, సహ సిబ్బంది ఆధ్వర్యంలో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న మహిళను ను అదుపులోకి తీసుకొని ఏసీ బ్లాక్ క్లాసిక్ విస్కీ 180 ఎమ్మెల్ బాటిల్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు సీఐ పి.గీతిక

## విశ్వ బ్రాహ్మణ కార్తీక వన సమారాధన



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం శివాలయములో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆదివారంనాడు జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కేదారేశ్వర వ్రతము, పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో విశ్వ బ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కర్లపాలెం మండల విశ్వ బ్రాహ్మణ సంఘం పెద్ద లను సన్మానించిన కమిటీ అధ్యక్షుడు జిడుగు శ్రీనివాసరావు. ఈ కార్యక్రమంలో తాడికొండ గాంధీ, జిడుగు శ్రీనివాసరావు, సన్నమూరి శ్రీనివాసరావు, జిడుగు వెంకటేశ్వరరావు,ముదినే నాగబాబు, జిడుగు బాల కోటేశ్వరరావు, వల్లభపురపు సాంబశివరావు, నూతలపాటి శ్రీనివాసరావు, నిజాంపట్నం శేఖర్, జిడుగు ఆచారి, జిడుగు భరణి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్టర్ రమేష్ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ ప్రారంభం

పొదిలి, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అత్యాధునిక గుండె మరియు మల్టీ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను గత 36సంవత్సరాల నుండి అందించడం జరుగుతుందని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ మేనేజింగ్ పోతినేని రమేష్ బాబు అన్నారు. ఆదివారం పొదిలి పట్టణంలోని దర్శి రోడ్డు, రథం సెంటర్ దగ్గరలో ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, సూపర్ స్పెషాలిటీ క్లినిక్ ను ప్రారంభించారు. డాక్టర్ పోతినేని రమేష్ బాబు మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందని దూర ప్రాంతాల్లో ఉన్న పట్టణాలలో కూడా వైద్య సేవలు అందించేందుకుగాను ఈ పట్టణంలో ఆస్టర్ రమేష్ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ ను ఆధునిక వైద్య పరికరాలతో ప్రారంభిస్తున్నామని,ఈ సెంటర్ నందు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్,ఒంగోలు విభాగం నుంచి వైద్య నిపుణులు వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ నల్లూరి నితిన్ మాట్లాడుతూ త్వరలో ప్రకాశం జిల్లాలోని సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందని మారుమూల ప్రాంతాలకు కూడా స్పెషాలిటీ క్లినిక్స్ ను అందుబాటులోనికి తీసుకు వస్తామన్నారు. గ్రూప్ మార్కెటింగ్ హెడ్ డాక్టర్.కార్తీక్ చౌదరి మాట్లాడుతూ ఒంగోలు సెంటర్ ఆవరణలోనే త్వరలో మరొక 100 పడకలతో అన్ని రకముల ఎకానమీ వైద్య సేవలను అందరకీ అందుబాటులో తీసుకు వస్తున్నామని పొదిలి లో ఏర్పాటు చేసిన సూపర్ స్పెషాలిటీ వైద్య సర్వీసులను ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఉచిత మెగావైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ సందీప్, షుగర్ అండ్ థైరాయిడ్ వైద్య నిపుణులు డాక్టర్.భారతి,జీర్ణకోశ శస్త్ర చికిత్స వైద్యనిపుణులు డాక్టర్.యు. శ్రీనివాసులు, స్త్రీ ప్రసూతి మరియు ఇన్ఫెర్టిలిటీ వైద్య నిపుణురాలు డాక్టర్.ప్రతిమ,చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్.ప్రియాంక, ఎముకలు మరియు కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్.కిరణ్ కుమార్,ఊపిరితిత్తుల వైద్య నిపుణులు డాక్టర్ ఎం.డి జహంగీర్ సుల్తాన్, చర్మ వ్యాధి వైద్య నిపుణులు డాక్టర్.శ్యామ సుందరి తదితరులు పాల్గొని 200 మందిరోగులకు వైద్య సేవలు అందించారు.



# యాదవ కార్తీక వన సమారాధన మహోత్సవం

చీరాల, మేజర్‌న్యూస్: సూర్యలంక తీరంలోని నగర వనంలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీరాల ఎమ్మెల్యే మద్దలూరి మాలకొండయ్య పాల్గొన్నారు. యాదవ సోదరులు అందరూ ఆయనను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ యాదవులందరూ ఐకమత్యంగా ఉండి ఉన్నత చదువులు చదువుకొని రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని అన్నారు. సూర్యలంక తీరాన ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తే పర్యాటకుల సంఖ్య పెరుగుతుందని ఆన్నారు. అనంతరం పిల్లలకు, పెద్దలకు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ వన సమారాధనలో గోలపల శ్రీనివాస రావు, మద్దిబోయిన సోమరాజు, పులి వాసు, పిన్నిబోయిన ప్రసాద్, తోట నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద యువతి వివాహానికి ఆర్థిక సహాయం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన ఒక నిరుపేద కుటుంబంలో తమ కూతురు వివాహం చేసే స్థోమత లేక రెండు సంవత్సరాల నుండి ఇబ్బంది పడుతున్నారు. విషయం తెలుసుకున్న సమాజ సేవకుడు హుస్సేన్, యువ కేర్ అధ్యక్షుడు ఆరీఫుద్ధిన్ దృష్టికి తీసుకొచ్చారు. నిరుపేద కుటుంబం పరిస్థితి నేరుగా తెలుసుకొని దాతల సహకారంతో ఈరోజు మొత్తం రూ.20,500లు అందించడం జరిగింది. ఈ సహాయం ఆ యువతికి మంచి జీవితాన్ని ప్రారంభించేందుకు ఎంతో దోహదపడుతుందని, సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని అధ్యక్షుడు ఆరీఫుద్ధిన్ అన్నారు. ఈ కార్యక్రమంలో యువ కేర్ సేవ సైనికులు హుస్సేన్ సాబ్, కరీముల్లా, ఇమ్రాన్, మునాఫ్ తదితరులు పాల్గొన్నారు. సహాయం పొందిన ఆ నిరుపేద కుటుంబం తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ 'యువ కేర్ వారు అందించిన సహాయం మమ్మల్ని కొత్త ఆశతో నింపింది. మా కుమార్తె వివాహం చాలా సంతోషంగా జరుపుకుంటామని, మీ అందరి మద్దతుతో ఆమె కొత్త జీవితం ప్రారంభించబోతుందని' సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 26న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్ : సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా నవంబర్ 26వ తారీఖున దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని రైతు కూలీ సంఘం (ఆంధ్ర ప్రదేశ్) ఏఐఎఫ్‌టియు (న్యూ) ఆధ్వర్యంలో ఒంగోలులో ఏమని పాలెం తరిమెల నాగిరెడ్డి భవన్ వద్ద నుండి హెడ్ పోస్ట్ ఆఫీస్, చర్చి సెంటర్, కలెక్టర్ ఆఫీస్, అంబేద్కర్ బొమ్మ మీదుగా హైదరి క్లబ్ వరకు ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన అనంతరం జరిగిన సభలో రైతుకూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్. లలిత కుమారి మాట్లాడుతూ డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని, పంటలకు కనీసం మద్దతు ధర చట్టాన్ని చేయాలని, పెండింగ్ ప్రాజెక్టులను నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని, నిర్వాసితులకు పునరావాసం పరిహారం చెల్లించాలని కోరారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని ,60 సంవత్సరములు దాటిన రైతులకు, రైతు కూలీలకు 10000 రూపాయలు పెన్షన్ అందించాలని, జిల్లాలో పేపర్ మిల్లును స్థాపించాలని, ముసి, గుల్లకమ్మ, పాలేరు, మన్నేరు నదులపై ప్రతి కిలోమీటర్‌కు ఒక చెక్ డాం నిర్మించాలని అన్నారు. విద్యుత్ బిల్లు 2020ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏఐఎఫ్‌టియు (న్యూ) జిల్లా నాయకులు కామ్రేడ్ కత్తి పేరయ్య మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని, కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ,ప్రతి కార్మికుడికి నెలకు కనీస వేతనం 26000 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ పరిటాల కోటేశ్వరరావు, జి. వెంకట్రావు, కె. కోటేశ్వరరావు, ఏఐఎఫ్‌టియు న్యూ నాయకులు కామ్రేడ్ ఇండ్ల విజయ సారథి, వార్త కోట సుబ్బారావు, పరిటాల సుబ్బారావు, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ పోకూరి శాంతకుమారి, దాసరి రేణుక పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండు ఆరు గంటలకే చీకటిమయం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం ప్రతిరోజు సాయంత్రం ఆరు గంటలకల్లా చీకటమయం అవుతున్నది. రాత్రి వేళలో లైట్లు, ఫ్యాన్లు, సంబంధిత ప్రతినిధి ఆర్పి వెళ్తున్నారు. దీనివల్ల బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులు చీకట్లో మొగ్గుతున్నారు. పగలు రాత్రి వేళలలో ఫ్యాన్లు కూడా ఆర్పి వెళ్తున్నారు. పేరుకు ఫ్యాన్లు మాత్రమే ఉంటున్నవి. చీకట్లో ప్రయాణికులు ఉండవలసిన పరిస్థితి ఏర్పడినది. పగటి వేళలో ఫ్యాన్లు వేయక పోవటం, రాత్రి వేళలో లైట్స్ వేయనందువల్ల ప్రయాణికులు ఇదేం ఆర్టీసీ అంటూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి ప్రయాణకుల సమస్యలను పరిష్కరించవలసిందిగా పలువురు కోరుతున్నారు.

## వివాహ వేడుకలో గొట్టిపాటి లక్ష్మి దంపతులు

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో ఆదివారం టిడిపి నాయకులు బ్రహ్మారెడ్డి - ఉమా మహేశ్వరి వివాహ వేడుకకు దర్శి టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి హాజరయ్యారు. వరుడు బ్రహ్మారెడ్డిని ఆశీర్వాదించి, వివాహ శుభాకాంక్షలు దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన ముండ్లమూరు పోలేరమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం దుబ్బాకుల సుబ్రహ్మణ్యం, దుబ్బాకుల చక్రపాణి ఆధ్వర్యంలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మహాన్యాసం పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా గణ పొచు గణపతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముండ్లమూరు గ్రామానికి చెందిన భక్తులు శివునికి అభిషేకం, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మహాన్యాసం కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9గంటల నుండి 2గంట వరకు గణపతి పూజ, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, మహాన్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పూజా కార్యక్రమాలు అభిషేకం అనంతరం పోలేరమ్మ తల్లికి, పోతురాజుకు పొంగళ్ళు, సద్ది నైవేద్యంగా చెల్లించి పూజలు చేశారు. పూజారి భక్తులకు హారతులు ఇచ్చి ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## సురేష్ మాస్టారుకి రాష్ట్ర ఉత్తమ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ అవార్డు



దర్శి, మేజర్‌న్యూస్: ఏ.పి.ఎస్.ఎస్.టి.ఎఫ్ తరపున 2024 సంవత్సరానికి సాంఘిక శాస్త్రానికి చేసిన కృషికి గాను, ప్రకాశం జిల్లా దర్శి మండలం పోతకమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సురేష్ బాబుని రాష్ట్ర ఉత్తమ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. వీరు ఈ నెల 24వ తేదీన విజయనగరంలో జరిగే 75వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలలో ఎ.పి. ఎస్.టి.ఎఫ్ వారిచే అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు, అభినందనలు తెలియచేశారు. సురేష్ బాబు మాస్టారు గతంలో 10 సంవత్సరాల పాటు పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా పనిచేసి ఉమేష్ చంద్ర ఐ.పి.ఎస్ స్మారక రాష్ట్ర ఉత్తమ కానిస్టేబుల్‌గా కూడా అవార్డుని పొందడం జరిగింది. భోధన రంగంపై మక్కువతో వారు పోలీస్ ఉద్యోగం నుండి ఉపాధ్యాయ వృత్తికి మారటం జరిగింది.

## వాసన్న నోరు అదుపులో పెట్టుకో

**మొదటి పేజీ తరువాయి** మీరు మంత్రిగా ఉన్నప్పుడు చార్టెడ్ ఫ్లైట్‌లో ఇతర పార్టీల నేతలతో విదేశాలకు వెళ్లేంత స్వేచ్ఛ ఉంది నిజం కాదా అని ప్రశ్నించారు. జగన్ మీద అభాండాలు వేసి వ్యక్తిత్వ హననం చేసి లబ్ధి పొందాలనుకుంటే మీకే రివర్స్ అవుతుంది. రోజులు ఎప్పుడు ఒకేలా ఉండవని గుర్తుంచుకోవాలన్నారు. ఒక వ్యక్తిని ఎదుర్కోవటానికి చేయాల్సిన దుర్మార్గాలు అన్నీ చేస్తున్నారు. అలాంటి పార్టీ, మంచి వ్యక్తి జగన్మోహన్‌రెడ్డిపై వాసన్న ఆధారాలు లేని ఆరోపణలు, విమర్శలు చేయడం సరి కాదని హితవు పలికారు. ఎవరో మెప్పుకోసం అబద్దపు మాటలు, ఆధారాలు లేని విమర్శలు చేయడం సరైన పద్ధతి కాదని సూచించారు. ఎంది మంది, ఎన్ని పార్టీలు జగన్‌పై వారి కుటుంబంపై బురద జల్లాలని చూసినా ప్రజలు ఆశీర్వాదాలు జగన్మోహన్‌రెడ్డిపై ఎప్పుడు ఉంటాయని అన్నారు. నేను ఇక్కడే పోటీ చేశా, ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని అన్నీ ప్రాంతాల్లో తిరిగాను, ఎలాంటి పరిస్థితుల్లో కూడా ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు అసెంబ్లీ ఇన్‌చార్జ్ చుండూరి రవి, నేతలు ఉన్నారు.

# వైభవంగా శ్రీ సీతారామచంద్ర ఆలయ ఉత్సవాలు




పొదిలి, మేజర్‌న్యూస్: విశ్వ నాధపురం కాలేజీ రోడ్డులో శ్రీసీతా రామచంద్రస్వామి వారి ఆలయాన్ని సంవత్సరం క్రితం వేంపాటి పోలి రెడ్డి, రమణమ్మ దంపతు ఆధ్వ ర్యంలో పునర్నిర్మాణం జరిగింది. ఆదివారం ప్రధమ వార్షికోత్సవ వేడు కలు వైభవంగా జరిగాయి. పోలిరెడ్డి, రమణమ్మ వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో కలశాల ఊరేగింపు ఉత్సాహ భరితంగా సాగింది. మేళ తాళాలతో రాములవారి భక్తి పాటల తో ఊరేగింపు విశ్వనాధపురం ప్రదాన వీధుల్లో జరిగింది. ఆలయ పూజారి ఆధ్వర్యంలో అభిషేకాలు, హోమ పూజలు, ప్రత్యేక పూజలు, గోత్ర నామాల పూజలు జరిగాయి. పోలిరెడ్డి, రమణమ్మ దంపతులు హోమ పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలను,అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు పోలిరెడ్డి, రమణమ్మ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. దేవుని కృపతో అందరూ చల్లగా ఉండాలని, ప్రశాంత జీవితం గడపాలని వారు ఆకాంక్షించారు.

# వన భోజన మహోత్సవంలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని చట్టిరెడ్డి పల్లె సమీపంలో శ్రీ భగీరథ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వన భోజన వనోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన సభలో పాల్గొని మాట్లాడుతూ నగర సంఘం అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# పిఎసి సభ్యులు ముత్తుములకు బీజేపీ శ్రేణులు అభినందనలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు నియమితులు కావడం చాల సంతోషమని వారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలి అని గిద్దలూరు పట్టణ టిడిపి కార్యాలయంలో కలసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా ఒబిసి ప్రధాన కార్యదర్శి డి.బాదుల్ల, జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, జిల్లా ఒబిసి కార్యవర్గ సభ్యులు వీర చక్రం, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ ఒబిసి మోర్చ అధ్యక్షులు కొప్పుల నరసింహులు, యువ నాయకులు కె.కృష్ణ పాల్గొన్నారు.

# మార్కండేశ్వర ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కందుల



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని మార్కండేశ్వర ఆలయం నందు గల శ్రీ శ్రీ జగద్గురు ఆదిశంకరచార్య దశాబ్ది మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి పూజా కార్యక్రమాలలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# విశేషాలంకరణలో శ్రీనారాయణస్వామి దేవస్థానం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమిట్టపాలెం నారాయణస్వామి దేవ స్థానంలో కార్తీకమాసం సందర్భంగా ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు (శ్రీనారాయణస్వామి మహాపుష్పయాగం సందర్భంగా దేవ స్థానం పరిసరాలను విద్యుదీపాలతో అలంకరించి స్వామివారిని ప్రత్యేక అలం కరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ అధ్వర్యంలో స్వామి వారికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని ఇతర దేవతామూ ర్తులను అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా జరిగిన పూజా కార్యక్రమాల్లో దేవస్థానం కార్య నిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, వ్యవస్థాపక ధర్మకర్త కె.చినఆది నారాయణ, విశ్రాంత అధికారి పి.బాబు రావు, పలువురు నాయకులు భక్తులు పాల్గొని పూజలుచేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మహా పుష్పయాగం సంద ర్భంగా ఉదయం నుండి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అదే విధంగా శ్రీ స్వామివారి కార్తీకమాస మహాపుష్పయాగం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించినట్లు భక్తులు ప్రశాంతంగా మహాపుష్పయాగం కార్యక్రమం వీక్షించి దేవస్థానంవారికి సహకరించాలని ఇఓ గిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఈ కార్యక్ర మాల్లో ఇఓ జి.నరసింహబాబు,ధర్మకర్త కె.చినఆది నారా యణ, పి.బాబురావు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# 26న స్వర్గీయ మాగుంట సుబ్బారామిరెడ్డి 77వ జయంతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 26వ తేదీన స్వర్గీయ మాగుంట సుబ్బరామి రెడ్డి 77వ జయంతి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను కార్యా లయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి పత్రికా ప్రకటన ద్వారా తెలియ జేశారు. ఉదయం 9.15 గంటలకు సింగరాయకొండ దగ్గరలో నున్న పెరల్ డిస్టిల్లరిలో స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహానికి పుష్ప మాలంకరణ. 10.30కి రాంనగర్ 2 వ లైను లోని మాగుంట కార్యాలయంలో స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి చిత్ర పటానికి పుష్పమాలంకరణ, 11కి అభిలాష్ హొటల్ సెంటరులోని స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డిగారి విగ్రహానికి పుష్పమాలం కరణ, 11.15కి రైల్వే స్టేషన్ రోడ్డులో పాత స్టేట్ బాంక్ వద్ద నున్న స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహానికి పుష్పమాలంకరణ, 11.30కి అద్దంకి బస్టాండ్ సెంటరులోని స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహానికి పుష్పమాలంకరణ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ మాగుంట సుబ్బరామిరెడ్డి మనుమడు మాగుంట సుబ్బరామ్ బాబు పాల్గొంటారని తెలిపారు. మాగుంట అభిమానులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని సుబ్బరామన్నకు ఘన నివాళులు అర్పించాల్సిందిగా కోరారు.

# వివాహ వేడుకలలో ఎమ్మెల్యే బిఎన్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు బృందావనం ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన సంతనూతలపాడు మండల టిడిపి నాయకులు చుండూరి శ్రీనివాసరావు కుమారుడి వివాహ వేడుకల్లో సంతనూతలపాడు ఎమ్మెల్యే బియన్ విజయ్‌కుమార్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, సంతనూతలపాడు, మద్దిపాడు మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరి బాబు, మండవ జయంత్ బాబు, టిడిపి నాయకులు మారెళ్ళ శేషయ్య, ఎర్రపల్లి రాంబ్రహ్మంలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# ఘనంగా 68వ బౌద్ధ ధమ్మ దీక్ష ఉత్సవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు కేంద్రం గా బాబా సాహెబ్ అంబేద్కర్ తానే స్వయంగా స్థాపించిన ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (టిబిఎస్ఐ) ప్రకాశం జిల్లా శాఖ అధ్యక్షులు ఈ. మహేష్ నాగ ఆధ్వర్యంలో 68వ బౌద్ధ ధమ్మ దీక్ష ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని దమ్మ ర్యాలీని త్రిశరణాలు వల్లిస్తూ అంబేద్కర్ భవనం వద్ద నుండి మిరియాల పాలెం సెంటర్ అంబేద్కర్ విగ్రహం మీదుగా తిరిగి అంబేద్కర్ భవనం వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిబిఎస్ఐ రాష్ట్ర అధ్యక్షులు వై. హరిబాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వివి దుర్గారావు, నేషనల్ సెక్రెటరీ వై కొండల్‌రావు, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ ఇ. నాగేశ్వరావు, స్టేట్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి రాంబాబు, ఇతర అన్ని జిల్లాల ఎగ్జిక్యూటివ్ మెంబర్లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తలుగా రిటైర్డ్ ఐఏఎస్ జివిఎస్‌ఆర్‌కెఆర్ విజయ్ కుమార్, ఎస్ఎస్‌డి నేషనల్ జనరల్ సెక్రెటరీ దిగంబర్ కాంబ్లె, వీసీకే రాష్ట్ర అధ్యక్షులు ఎన్.జే విద్యాసాగర్‌లు విచ్చేశారు. డిసెంబర్ కాంబ్లే మాట్లాడుతూ భారతదేశానికి బౌద్ధం అవసరం చాలా ఎక్కువగా ఉందని, బౌద్ధం లేకపోతే దేశం మొత్తం అసమా నతలతో విచ్చిన్నమై సమాజమే శిథిలావస్థకు చేరుకునే ప్రమాదం ఉందని ఉద్ఘాటించారు. భారతదేశాన్ని ప్రబుద్ధ భారత్‌ను సాధించే దిశగా అడుగులు వేస్తూ ఇటువంటి కార్యక్రమాలు ఎన్నో జరగాలని ప్రస్తావించారు. ఈ కార్యక్ర మానికి మయన్మార్ నుంచి బౌద్ధ బిక్కు ఆయూ పాల, తెలంగాణ నుండి ఉజ్వల్ భరద్వాజ్ బిక్కులు దమ్మ ఉపదేశాన్ని ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లావ్యాప్తంగా 50 మంది దమ్మ దీక్షను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలువురు మేధావులు బౌద్ధులు



అంబేద్కర్ వారసులు విద్యార్థినీ విద్యార్థులు వందలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమా నంతరం టీవీఎస్ఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమానికి జిల్లా కోఆర్డినేటర్ బి.రాజేష్, కే. అనిల్, కే. రామకృష్ణ, వై. సిద్ధార్థ, యు. ఆనంద్ సాయి, సిహెచ్ బాబు, డి. శ్రీను, కే. వెంకటేశ్వర్లు, గురవయ్య, టి. బాబురావు, ఎంఈఓ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర వర్ధన్, జి. నాగేశ్వరరావు, డాక్టర్ సుధాకర్, కేకే బోధి, ఎన్. వెంకట్ నవీన్, డి.ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## బయోడైవర్శిటీ బోర్డు చైర్మన్‌ను కలసిన మూడి కొండయ్యయాదవ్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర బయోడైవర్శిటీ బోర్డు చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్‌ను మండలంలోని బోయమడుగుల పంచాయతీ వెంకటాయచెరువు గ్రామానికి చెందిన రియల్టర్ మూడికొండయ్య యాదవ్ జనసేననేత చందుసాంబశివరావు వెంటవెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాష్ట్రప్రభుత్వ బయోడైవర్శిటీ బోర్డు చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మంగళగిరిలో క్యాంపు కార్యాలయంలో సాంబశివరావు, కొండయ్యయాదవ్ పలువురు నాయకులు కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విజయకుమార్‌ను కలిసినవారిలో చందు సాంబశివరావు, మూడి కొండయ్య యాదవ్, అభిమానులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ కార్తీక వనభోజనాలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: వాసవి క్లబ్ మార్కాపురం వారి కార్తీకమాస వనభోజనాలను పురస్కరించుకొని వెలుగొండ ప్రాజెక్ట్ శ్రీశ్రీశ్రీ ముద్ధసానమ్మ అమ్మవారి దేవస్థానం గండి నందు కార్తీకమాసం వన భోజనాలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఉదయం 11 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 1000 మంది వాసవి క్లబ్ సభ్యులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ మార్కాపురం ప్రెసిడెంట్ గార్లపాటి రామకృష్ణారావు, గౌరవ అధ్యక్షులు సముద్రాల రమేష్ కుమార్, సెక్రటరీ బచ్చు ప్రభాకర్, పాదర్తి హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## త్రిపురాంతకేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: ప్రపంచంలోనే రాతి శిలపై శ్రీ చక్రంపై శైవభక్తులైన రాక్షస భక్తులు ఈ శివాలయాన్ని శాక్తేయ యుగాలనాడు నిర్మించారు. బ్రహ్మ సూత్రములు కలిగిన ఈ శివాలయంలోని శివునికి రుద్రాభిషేకం మహాన్యాస పూర్వక ప్రత్యేక అభిషేకాలు చేసుకున్న భక్తులకు కోరిన కోరికలు తప్పనిసరిగా నెరవేరుతాయని ప్రగాఢమైన విశ్వాసంతో భక్తి శ్రద్ధలతో ఆదివారం సైతం అధిక సంఖ్యలో వచ్చి భక్తులు స్వామివారిని దర్శించుకుని దీపారాధన చేశారు.

## కంటి ఆపరేషన్లకు గుంటూరు తరలింపు



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక అమరావతి గ్రౌండులో జననీ చారిటబుల్ ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మెగా నేత్ర వైద్య శిబిరం నిర్వహించిన విషయం తెలిసిందే. కంటి ఆపరేషన్లు అవసరమైన 58 మందిని గుర్తించి ఆదివారం గుంటూరు శంకర కంటి ఆసుపత్రికి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాలలో తరలించారు. ఆపరేషన్లు అనంతరం తిరిగి 26 న కనిగిరి చేరుకుంటారు.

# రామానంద సరస్వతి ఉచిత షుగరు వైద్య శిబిరం



చీరాల, మేజర్‌న్యూస్: వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశ్రమం ఆవరణలో షుగరు వ్యాధికి ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. వైద్య శిభిరంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 1209 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. నెల రోజులకు సరిపడు మందులు ఉచితంగా అందజేసినట్లు ఆశ్రమ మేనేజర్ నారాయణం సురేష్ తెలిపారు. శిభిరానికి హాజరైన వారందరికి అల్పాహారం, తాగునీరు, ఇతర సహాయక ఏర్పాట్లు చేశారు. కేవలం మందులపై ఆధారపడవద్దని వైద్యులు చెప్పారు. రోజువారీ జీవన విధానం, ఆహారపు అలవాట్లు మార్చుకుంటే షుగర్ నియంత్రణలో ఉంచుకోవచ్చని సూచించారు. మానసిక ఆందోళన తగ్గించుకోవాలని చెప్పారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వ్యాయామం, నడక అలవాటు చేసుకోవాలని చెప్పారు. వైద్య శిబిరంలో డాక్టర్ ఎం.రాజరాజేశ్వరి, డాక్టర్ కమలా రాజేశ్వరి, డాక్టర్ లలిత్ ప్రకాష్, డాక్టర్ పేట శ్రీకాంత్, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ సుధాకర్ వైద్య పరీక్షలు చేశారు. ట్రస్ట్ ఉపాధ్యక్షులు కె.కృష్ణారావు, సాయి ఫణికిషోర్, చందన, కామేశ్వరరావు, ఎంజి శంకరరావు, బసవరావు, కుమార్, ఎ.సురేష్, మిత్ర ల్యాబ్ వలి, గోపాల్, వాడరేవు స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, చీరాల మహిళా కళాశాల విద్యార్థులు రోగులకు ఆహారం, తాగునీటి వసతులు, సహాయక ఏర్పాట్లు చేశారు.

## ఉచిత సంతాన సాఫల్య శిబిరం



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలో చీరాల రోటరీ క్లబ్, గుంటూరు నోవా ఐ.వి.యఫ్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో 'ఉచిత సంతాన సాఫల్య శిబిరం'ను ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించారు. చీరాల పరిసర ప్రాంతాలు నుండి 36 మంది భార్యాభర్తలు పాల్గొన్నారు. డాక్టర్.పి.వి.నిఖిత ఐవిఎఫ్ స్పెషలిస్ట్, సంతాన లేమి సమస్యతో బాధ పడే దంపతులకు వారి సలహాలు సూచనలు అందించడం జరిగినది. కృత్రిమంగా సంతానం కలిగే వైద్య పద్ధతి గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వరరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, వలివేటి మురళీకృష్ణ, శ్రీనివాసరావు, శ్రీమన్నారాయణ మూర్తి,పుల్లయ్య నాయుడు, డి.హేమంత్ కుమార్, జి.వై.ప్రసాద్, నక్కల సురేష్ బాబు, గుర్రం రాఘవరావు, డా.బాబూరావు, హాస్పటల్ సిబ్బంది పర్వీన్, శివకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు వేణుగోపాలరావుకి స్టేట్ బెస్ట్ అవార్డు



వేటపాలెం, మేజర్‌న్యూస్: సాంఘిక శాస్త్రాన్ని సమున్నత శాస్త్రంగా అభివృద్ధి చేయటానికై ఆంధ్ర ప్రదేశ్ సోషల్ స్టడీస్ టీచర్ ఫోరం(ఏ.పి.యస్.యస్.టి.ఎఫ్) 2017లో రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పడింది. ప్రతి సంవత్సరం నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా సాంఘిక శాస్త్ర సబ్జెక్టులో ఉత్తమ సేవలు అందించిన 26 జిల్లాలలోని ఉపాధ్యాయులకు స్టేట్ బెస్ట్ సోషల్ స్టడీస్ టీచర్ అవార్డును ప్రదానం చేసి సత్కరిస్తుంది. ఈ సంవత్సరం ఏ.పి.యస్.యస్.టి.ఎఫ్ రాష్ట్ర కార్యవర్గం బాపట్ల జిల్లా నుండి జి.ప.హైస్కూలు, పందిళ్లపల్లిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఏ.పి యస్.యస్.టి.ఎఫ్ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమ్మిటి వేణుగోపాలరావును సోషల్ స్టడీస్‌కు అతను చేసిన సేవలకు గాను స్టేట్ బెస్ట్ సోషల్ టీచర్‌గా ఎంపిక చేయడంతో పాటు ఆదివారం 24న విజయనగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో శాలువా, మెమోంటో, సర్టిఫికెట్, మెడల్ తో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పందిళ్లపల్లి హైస్కూ లు ప్రధానోపాధ్యాయులు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్మన్ చెరుకూరి రాంబాబు, తోటి ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, జిల్లాలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు అభినందనలు తెలియచేశారు.

## కర్రసాము శిక్షణా కేంద్రాన్ని ప్రారంభం



కనిగిరి, మేజర్‌న్యూస్: కెటిసి ఎడ్యుకేషనల్, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, స్థానిక కెటిసి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో కర్రసాము శిక్షణ కేంద్రాన్ని కనిగిరి సీఐ షేక్ ఖాజావలి ప్రారంభించారు. ఈ సంధర్భంగా సిఐ షేక్ ఖాజావలి మాట్లాడుతూ ఈ కర్రసాము కళ అనేది చాలా ప్రాచీనమైనదని ఇలాంటి కళలను కాపాడుకోవటం ఎంతో అవసరం అన్నారు. ఇలాంటి ప్రాచీన కళలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఈ విద్యను మన కనిగిరిలో ప్రారంభించిన డాక్టర్ కెటిసి పాపారాయుడును అభినందించారు. ట్రైనర్ డాక్టర్ సాంబయ్య మాట్లాడుతూ ఈ కర్రసాము ఆడపిల్లలకి ఆత్మ ధైర్యం గాను మగ పిల్లలకి ఆత్మవిశ్వాసం గాను ఇలాంటి యుద్ధ కళలు నేర్చుకోవటం వల్ల వారి శారీరక దృఢత్వం గట్టిగా నిశ్చయంగా మానసికంగా బలంగా ఉంటుందన్నారు. కెటిసి వ్యవస్థాపకులు డాక్టర్ కెటిసి పాపారాయుడు మాట్లాడుతూ ఈ కర్రసాము అనే కళ మన కనిగిరిలో మొట్ట మొదటిగా ప్రారంభిస్తున్నందుకు చాలా సంతోషంగాను ఉందని ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క విద్యార్థినీ, విద్యార్థులు ఉపయోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జాతీయ ఉపాధ్యక్షులు షేక్ గయాజ్ బాషా, టీచర్ ఆర్.శ్రీనివాసులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 9వ వార్షికోత్సవ ఆలయ ప్రతిష్ట ఆరాధన, కోత కాలపు పండగ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: సిబిజెడ్ చర్చిలో 9వ వార్షికోత్సవ ఆలయ ప్రతిష్ట ఆరాధన, కోత కాలపు పండుగ ఆదివారం సంఘ స్త్రీల సమాజం ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సంఘ సెక్రటరీ జె. క్రిస్టఫర్, సంఘ కాపరులు రెవరెండ్ ఎం. పవిత్ర కుమార్ ప్రార్థన చేసి స్టాళ్లను ప్రారంభించారు. అనంతరం వాక్య సందేశకులు రెవరెండ్. ఆర్.సి. సజీవన్ పాస్టర్ సందేశములో ఆలయ ప్రాముఖ్యతను దేవుడి మందిరం గురించి వివరించారు. ఏసుప్రభు ఈ స్థలము కొరకు తన ప్రాణాన్ని పెట్టియున్నారు అన్నారు. ఆయనకు విశ్వసించి రక్షించబడిన వారిని సంఘ సహసన లోకి చేర్చుకుంటారు. కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్ మాణిక్యరావు, జి. డేవిడ్ లివింగ్స్టన్, పాస్టర్ రెవరెండ్ రాహుల్ దేవ్, రెవరెండ్ కె.జె.వి శుభకర్, పాల్గొన్నారు.

## దోమల నియంత్రణకు ఫాగింగ్



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు గ్రామపంచాయతీ, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో దోమల నివారణ భాగంలో ఆదివారం నుండి ఫాగింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పంచాయతీ వారు తెలిపారు. ఈ ఫాగింగ్ కార్యక్ర మాన్ని పంచాయతీ మొత్తం నిర్వ హిస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామపంచాయతీ సర్పం చ్ మానికల నాగలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త ఎండి అల్తాఫ్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఫేస్ -1, 2 కాలనీ పరిశీలన



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని శివారులోని ఇందిరమ్మ ఫేస్ -1, 2 కాలనీలలో నిరుపయోగంగా అసంపూర్తిగా ఉన్న ఇళ్లను ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీనివాస ప్రసాద్ పరిశీలించారు. గృహాలు నిర్మించుకునేందుకు అవసరమైన మౌలిక వసతులపై అధికారులను ఎమ్మెల్యే కందుల అడిగి తెలుసుకున్నారు.

## సర్వేను త్వరగా పూర్తి చేయాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని సచివాలయాల పరిధిలో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటి జియో ట్యాగింగ్ సర్వేను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఒంగోలు అన్నమ్మ మండలంలోని కంకణంపాడు, వెలిగండ్ల, మరపగుంట్ల తదితర సచివాలయాల పరిధిలో జరుగుతున్న సర్వేను ఆదివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్వేను త్వరగా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామ పంచాయతీలో జరుగుతున్న స్వర్ణ గ్రామపంచాయతీ డిజిటలైజేషన్ ఆన్లైన్ వర్క్‌ను పరిశీలించారు. కార్యక్రమం లో ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌడ్ తృతీయ కార్తీక వనభోజనాలు



అర్ధవీడు, మేజర్‌న్యూస్: ఆదివారం శ్రీ కల్పనేశ్వరస్వామి గుడి మొహిద్దీన్ పురం నందు ఘనంగా అర్ధవీడు మం డల గౌడ్‌లా కార్తీక మసామ్ వనభో జనాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యర్రగొండపాలెం ఎంపిపీ దొంత కిరణ్ గౌడ్, కేర్తి గౌడ్ గేవా ప్రధాన అధ్యక్షులు పాల్గొన్నారు. చిన్నారులకు డాన్స్ బేబీ డాన్స్ ఆట పాటలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన చిన్నారులకు బహుమ తులు ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్ధవీడు, కంభం గ్రామాల వివిధ గ్రామాలకు చెందిన గౌడ్ దాదాపు 250 మంది పాల్గొన్నారు. అర్ధవీడు మండల గౌడ సంఘ మ్ అధ్యక్షులు పిట్టా రంగాపుల్లారావు గౌడ్, ఉపాధ్యసక్షులు లక్ష్మణ్ గౌడ్, పావనగౌడ్, జూటూరి ఓబయ్య గౌడ్, కంచర్ల వెంక టేశ్వర్లు గౌడ్, పోలుదాసు వెంకటేశ్వర్లు గౌడ్, పాపినేనిపల్లి స్కూల్ చైర్మన్ దొంత తిరుపతి గౌడ్, భాస్కర్ గౌడ్, మన్యం రంగనాయకులు గౌడ్, చెన్నయ్య గౌడ్, కోటిగౌడ్, రంగనాథ్, సతీష్ గౌడ, ముద్దర్సు వెంకటేశ్వర్లు, గౌడ్ చెనయ్య, సుబ్బయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## పుట్టినరోజు వేడుకలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎస్ఎస్ ప్లాజాలో పట్టణానికి చెందిన గందె కార్తీక్ అఖిల కుమారుడు చి.హరి శంకర్ చేతన్ కుమార్ పుట్టినరోజు వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేయించి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కోటప్పకొండకు అయ్యప్ప స్వాముల పాదయాత్ర



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కుందూరు గ్రామం నుండి 12 మంది అయ్యప్ప స్వాములు స్థానిక శివాలయం నుండి కోటప్పకొండకు పాదయాత్రగా తరలివెళ్లారు. ముందుగా స్థానిక శివాలయంలో అర్చక స్వామి గురుస్వామి రావిపాటి శేషగిరి శర్మ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించి ఉదయం 6 గంటలకు పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్రలో గోరంట్ల నాగమల్లి ఆడవి శివ కోరే రాధాకృష్ణ నరసింహారావు ధనుష్ మేకల కొండ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక దివ్యాంగులకు చలి కోట్లు పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొత్తపల్లె రోడ్‌లో ఉన్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల నందు మానసిక దివ్యాంగులకు కొమరోలుకు చెందిన కెపి గురయ్య శ్రీ శ్రీ వీరబ్రహేంద్ర స్వామి డిగ్రీ కాలేజి వ్యవస్థాపకులు చలిని దృష్టిలో పెట్టుకొని చలికోట్లు శనివారం రాత్రి పంపిణి చేశారు. దాత కెపి గురుయ్యకు ప్రిన్సిపల్ వేణుగోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ యస్.అభిబ్ ఖాన్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణ రెడ్డి, సంఘ సేవకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఏల్చూరులో పేకాట స్థావరంపై దాడి

సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని ఏల్చూరు గ్రామంలో ఆదివారం స్థానిక ఎస్సై పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పట్టాభిరామయ్య తెలిపారు నిందితుల నుండి 14300 రూపాయల నగదు పట్టుబడినట్లు ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు.

# ముగిసిన కార్తీక వనభోజనం



పొదిలి మేజర్ న్యూస్ : అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘ కార్తీక వనభోజన మహోత్సవం పొదిలి పట్టణంలోని గోశాలలో ఆదివారం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా తొలుత దంపతులతో సామూహిక శివపార్వతుల శాంతి కళ్యాణం నిర్వహించారు. తదుపరి పొదిలి యూనిట్ అధ్యక్షుడు చిట్టెంశెట్టి వెంకట కృష్ణరావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన సభలో రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బా రావు మాట్లాడుతూ గాండ్ల సామాజిక వర్గ ప్రజలు ఐకమత్యంగా ఉండాలని ఏదైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తెస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తాన న్నారు. తదుపరి ప్రధాన కార్యదర్శి దాసరి గురు స్వామి, ప్రకాశం జిల్లా గౌరవ సహోదారులు తంగేళ్ల నాగభూషణం మాట్లాడుతూ పొదిలిలో నిర్వహించిన కార్తీక మాస వనభోజన మహోత్సవానికి మహిళలు పెద్ద ఎత్తున హాజరవ్వడం అభినందనీయమని తెలిపారు. తదుపరి సాంప్రదాయబద్ధ భోజ నాలు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. అనంతరం మహిళలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు శేషగిరి చంద్ర దంపతులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు, బట్టు రామారావు, వరికుంట్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు తిరుపతి తిరుపతి హరిగోపాల్, వరికుంట్ల రాజా, చిట్టెం శెట్టి శ్రీనివాసులు (నూతల పాడు) భీమవరపు సహదేవుడు, గుంటక కృష్ణ, ఊటుకూరి ప్రసాదు, జిల్లా ప్రధాన కార్యదర్శి వరికుంట్ల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి హనుమంత రావు, ప్రకాశం జిల్లా యూత్ కన్వీనర్ రోషన్ బాబు, అనూష, ఎజిటియుపి ఎస్ఎస్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు సురేష్ రాగ వీన, నలబోలు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన మెప్మా జిల్లా అర్బన్ మహిళా సమాఖ్యలో ఉపాధ్యక్షురాలుగా దుడ్డు అంజమ్మ ఎంపిక



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ- మెప్మా ఆధ్వర్యంలో జిల్లా అర్భన్ మహిళా సమాఖ్యను ఏర్పాటు చేసుకొని, కొత్తగా జిల్లా కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. దీనిలో భాగంగా చీమకుర్తి పట్టణానికి చెందినటువంటి దుడ్డు అంజమ్మ ని ఉపాధ్యక్షురాలుగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లాలో ఉన్న ఆరు మున్సిపాలిటీకి సంబంధించిన టిఎల్ఎఫ్ పతాదికారులు అందరు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. 5గురు ఆఫీస్ బెరర్స్ గాను, మరో ఏడుగురి మందిని కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రాజెక్ట్ డైరక్టర్ తేళ్ల రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన వారికి అభినందనలు తెలిపారు. ఉత్తేజంతో, చురుకుగా సంఘాలను సమాఖ్యలను బలోపేతం చేయాలనీ కోరారు. ఈ సమావేశంలో టిఈలు బి. వి ఫణికుమారి , ఎన్.జయ కుమార్, దాసరి సంతోష్ కుమార్, కె.రాణీ గారు, సి ఓ రాజేశ్వరి, డీఈవో చిరంజీవి ఆలూరి, టి ఎల్ ఎఫ్ ఆర్ పి అఖిల, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాలపై పోలీసుల దాడి :18 మంది అరెస్టు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మండలంలోని వాగుమడుగు గ్రామ పొలాల్లో కోడిపందాలపై ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో పోలీసులతో ఆదివారం దాడి నిర్వహించారు. కోడిపందాలు ఆడుతున్న 18 మందిని అదుపులోకి తీసుకొని వారివద్ద నుండి 6 కోళ్లు, 8 మోటర్ బైకులు, సుమారు 41వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకొన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.



# బిల్డింగ్ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: బిల్డింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని ఏపి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి ఎస్‌డి హుస్సేన్ అన్నారు. నగరంలోని మస్తాన్ దర్గా బిల్డింగ్ వర్కర్స్ పాయింట్ వద్ద కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో బిల్డింగ్ వర్కర్స్ సమస్యలపై చూపాలని వారి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కనీస భద్రత కల్పించాలన్నారు. సిఐటియు ఒంగోలు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యోగ, కార్మిక సమస్యలపై నవంబర్ 26వ తేదీన కలెక్టరేట్ వద్ద మహా ధర్నాకు బిల్డింగ్ కార్మికులు విడివిడిగా పాల్గొని కార్మిక చట్టాలు, కనీస వేతనాలు, సంక్షేమ పథకాలు, రైతు చట్టాలు రద్దు జరుగుతూ రద్దు చేయాలని జరుగు నిరసన జిల్లా కలెక్టర్ ధర్నాలో నగరంలో ఉన్న బిల్డింగ్ వర్కర్స్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్లింగ్ వర్కర్స్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

పంగులూరు, మేజర్‌న్యూస్: పంగులూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ గోరంట్ల అనిల్ కుమార్ తెలిపారు. సబ్ స్టేషన్ విస్తరణ పనులు జరుగుతున్నందువలన విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామన్నారు.

విద్యుత్ వినియోగదారులు విషయాన్ని గమనించి తమ సిబ్బందికి సహకరించగలరని ఏఈ అనిల్ కుమార్ కోరారు.



## కబడ్డీ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఉమ్మడి ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం మరియు నూతన కార్యవర్గ ఎన్నికలు మార్కాపురంలోని డ్వాక్రా ఫంక్షన్ హాల్‌లో స్టేట్ సెక్రటరీ పి.పద్మజ బాల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కందుల రోహిత్ రెడ్డి విచ్చేశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా దొడ్డ దుర్గేష్ రెడ్డి, చైర్మన్‌గా మన్యం శ్రీకాంత్, సెక్రటరీగా చెరుకూరి పుల్లయ్య, ఉపాధ్యక్షులుగా సిద్ధం శివరాంప్రసాద్, జాయింట్ సెక్రటరీగా గాజులపల్లి సతీష బాబు, వైస్ ప్రెసిడెంట్‌గా ముంగర కోటేశ్వరరావు, పి.వెంకయ్య నాయుడుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సాయిబాబా సత్సంగ్ కేంద్రం కూల్చివేత



చీమకుర్తి, మేజర్‌న్యూస్: 6 సంవత్సరాలు స్థలానికి లీజు ఉన్న సాయిబాబా సత్సంగ్ కేంద్రాన్ని కూల్చివేశారు. పట్టణంలోని మారం రైస్ మిల్లు వద్ద ఎం.ఎస్.ఆర్.కాలేజీ స్థాపించడానికి స్థల యజమాని నుండి 11-5-2020 నుండి 10-5-2030 వరకు లీజు తీసుకున్నానని, కాలేజీ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో 2004లో సాయిబాబా సత్సంగ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పటి నుంచి ప్రతి సంవత్సరము వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, సాయి నామ సంకీర్తన, నగరోత్సవ కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలకు భారీగా భక్తులు హాజరు అవు తుండేవారని, సాయిబాబా సత్సంగ్ కేంద్రాన్ని కూల్చి వేశారని, ఈ ఘటనపై చీమకుర్తి పోలీస్ స్టేషన్లో స్థల యజమాని పై ఫిర్యాదు చేస్తున్నట్లు సాయిబాబా సత్సంగ కేంద్రం నిర్వహకులు, ఎంఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ వివి శివారెడ్డి తెలిపారు.

## ఘనంగా ఎన్.సి.సి.,డే సెలబ్రేషన్స్



చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తి ప్రభుత్వ హైస్కూల్ లో ఆదివారం 76వ ఎన్. సి. సి.డే సెలెబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ చలువది రమేష్ మాట్లాడుతూ ఎన్. సి. సి.,లో దేశభక్తి, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు ఉంటాయని చెప్పటం జరిగింది. హిందీ ఉపాద్యా యులు మాట్లాడుతూ మన పాఠశాలలో ఎన్. సి. సి ఏర్పడటం మంచి శుభ పరిణామం, విద్యార్థులు మంచి భవిష్యత్తు కు పునాది ఏర్పడుతుంది అని చెప్పటం జరిగింది, వీటన్నిటితో పాటు ఆత్మవిశ్వాసం, మనోధైర్యం, విద్య, ఉద్యోగ అవకాశాలలో ప్రాముఖ్యత ఉంటుందని ఎన్. సి. సి., ఏ. ఎన్. ఓ., కె.వెంకటేశ్వర్లు తెలియజేశారు. ఎన్.సి.సి.క్యాడిట్ కవాతు నిర్వహించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# జిల్లా కమ్మవారి సేవా సంఘం సేవలు అభినందనీయం

## కార్తీక వనభోజన మహోత్సవంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

## పాల్గొన్న జిల్లాలోని కమ్మ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు







ఒంగోలు, మేజర్‌న్యూస్: సొంత కులాన్ని ప్రేమిస్తూ ఇతర కులాలను గౌరవించడమే కమ్మ కుల ఔదార్యం అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. మద్దిపాడు మండలం దొడ్డవరప్పాడు గ్రామ పంచాయతీలోని హైవే గ్రోత్ సిటీలో జరిగిన ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్తీక వన భోజన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రకాశం జిల్లా కమ్మ వారిసేవా సంఘం జిల్లా అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. కమ్మ వారి కార్తీక వనభోజన కార్యక్రమాన్ని పురస్కరించుకొని కమ్మవారి సేవా సంఘం ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. కమ్మవారి సేవా సంఘం కార్తిక వనభోజన కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున కమ్మ బంధువులు వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు విద్యా వ్యాపార రాజకీయ ప్రముఖులు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ కమ్మ కులం ఇతర కులాలను గౌరవిస్తూ వ్యాపార విద్య రాజకీయ రంగాలలో అందరినీ కలుపుకుంటూ ఎదిగిన కులం అని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు నుండి ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరకు ప్రపంచ వ్యాపితంగా ఎంతోమంది కమ్మ ప్రముఖులు అంచలంచలుగా ఎదిగిన వారేనని అన్నారు. కమ్మ కుల అభివృద్ధికి పాటుపడుతూ ఇతర కులాలైన బడుగు బలహీన వర్గాలకులాలకు కూడా సహాయపడుతూ వారి ఎదుగుదలకు మన వంతు ప్రోత్సాహాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు. 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ కమ్మ కులం లో పుట్టిన ఎంతో మంది ప్రముఖులు చరిత్రలో సృష్టించారని వారి చరిత్రను భావితరాలు స్మరించుకోవాలని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ మారి టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ కమ్మవారి సేవా సంఘానికి తన వంతు సహాయం ఎప్పుడూ అందజేస్తానని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం గౌరవ అధ్యక్షులు చిడి డిపోతు వెంకటేశ్వర్లు కోటి రూపాయల విలువైన స్థలాన్ని సంఘ భవనానికి విరాళంగా అందజేశారు నంద్యాల కమ్మ నాయకులు సంఘ నాయకులు అభిరుచి మధుసూదనరావు నేషనల్ హైవే ప్రక్కనే సంఘ భవనానికి ఒక ఎకరం స్థలాన్ని ఇస్తానని ప్రకటించారు. అనేకమంది కమ్మ ప్రముఖులు హాజరై ఆత్మీయ సందేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ బిసిహెచ్ గరటయ్య, గుండపనేని అచ్యుత్ కుమార్, చుండూరి రవిబాబు, రాజమండ్రి జిఎస్సాఎల్ విద్యాసంస్థల చైర్మన్ గన్ని భాస్కరరావు, రచయిత కోటా పురుషోత్తం, క్విస్ విద్యాసంస్థల చైర్మన్ నిడమనూరు నాగేశ్వరరావు, హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, ప్రతిభ విద్యాసంస్థల డైరెక్టర్ నల్లూరి జయప్రకాష్‌తో పాటు కమ్మవారి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఆలా హనుమంతరావు, కమిటీ సభ్యులు కాట్రగడ్డ రఘుపతిరావు, పావులూరి బాపయ్య చౌదరి, అబ్బూరి నవీన్, నాగు బోయిన భాస్కరరావు, గార్లపాటి శ్రీనివాసరావు, దుగ్గినేని వెంకట్రావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వడ్డేమ్ పూడి సుజాత జిల్లా అధికార ప్రతినిధి రావుల పద్మజ యోజన విభాగం అధ్యక్షులు బొడ్డపాటి వెంకట్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిధులను దుశానవులు మేమంటూ సత్కరించారు.ఈ కార్యక్రమానికి సభ నిర్వా హకులుగా ఓరుగంటి వెంకటేశ్వరరావు, మండవ సుబ్బారావులు వ్యవహరించారు.



## ధన్వంతరి దత్తపాదుకా క్షేత్రంలో మంత్రి గొట్టిపాటి పూజలు

అద్దంకి, మేజర్‌న్యూస్: పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్‌లోని ధన్వంతరి దత్తపాదుకా క్షేత్రంలో రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన ఆయనకు నిర్వాహకులు, పూజారులు మర్యాదపూర్వక స్వాగతం పలికారు. గర్భాలయం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రత్యేక పూజల అనంతరం పూజారి అత్తోట భాస్కర ఫణికుమార్ శర్మ ఆధ్వర్యంలో శేషవస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సమయంలో ఆలయానికి రావాల్సి ఉందని, అనుకోని కారణాల వల్ల వాయిదా పడిందన్నారు. మంత్రి వెంట విద్యుత్తు ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, పురపాలక కమిషనర్ డి.రవీంద్ర, తెదేపా నేతలు పాల్గొన్నారు. సీఐ పి.కృష్ణయ్య ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ధన్వంతరి దత్తపాదుకా క్షేత్రానికి రావడానికి ముందుగా గాంధీబొమ్మ సెంటర్‌లోని మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, పొట్టిశ్రీరాములు, కొణిజేటి రోశయ్యల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## శ్రీసూర్య గార్డెన్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలో శ్రీ సూర్య గార్డెన్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదివారం ప్రారంభించారు. మంత్రి గొట్టిపాటికి రెస్టారెంట్ నిర్వాహకులు, తెదేపా నాయకులు కరి పరమేష్, చాగంటి రాజేంద్ర ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మంత్రి మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో రాణించాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రూ.5 వేల కోట్లతో 30 వేల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పెన్షన్‌దారులకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని రెండు నెలలపాటు వరుసగా పెన్షన్ తీసుకోకపోయినా మూడో నెలలో ఒకేసారి మొత్తం చెల్లించేలా నిర్ణయం తీసుకుందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక తెదేపా నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా కళామిత్రమండలి 18వ వార్షికోత్సవ వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కళామిత్రమండలి (తెలుగు లోగిలి) జాతీయ సంస్థ 18వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఉదయం ప్రకాశం జిల్లా ఒంగోలులోని యన్.టి.ఆర్ కళాక్షేత్రం నందు జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సంస్థ అధ్యక్షులు డా.నూనె అంకమ్మరావు సభా నిర్వహణ చేయగా కళామిత్ర మండలి అవార్డ్స్ కమిటీ ఛైర్ పర్సన్, నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యి ప్రముఖ కవి, రచయిత, ముఖ్య వక్తగా పాల్గొన్న కె.శివారెడ్డికి నూనె వెంకాయమ్మ-వెంకటరత్నం స్మారక జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేశారు. అలాగే కళామిత్ర మండలి ఇస్తున్న మరో పదిమందికి జాతీయ స్థాయి పురస్కారాలను వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రముఖ సాహితీవేత్తలు, కవులకు ప్రదానం చేశారు. ఈసందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ తెలుగు భాష కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించటం చాలా గొప్ప విషయమని, తెలుగు భాష పరిరక్షణకు అందరూ తమవంతు కృషి చేయాలని, తెలుగు భాషను సుసంపన్నం చేస్తున్న కవులను ,రచయితలను, సాహితీమూర్తులను ఒంగోలుకు ఆహ్వానించి ఇలా అవార్డులతో సత్కరించటం ఎంతో గొప్ప విషయమని ప్రశంసించారు. జీవన సాఫల్య పురస్కార గ్రహీత, ముఖ్య వక్త శివారెడ్డి, ప్రజానాట్యమండలి గౌరవాధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు, ప్రముఖ సాహితీపోషకులు వీరవల్లి సుబ్బారావు(రుద్రయ్య), కృష్ణా జిల్లా రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు, జి.వి. పూర్ణచందు, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, ప్రముఖ సాహితీవేత్త ,కళారత్న డా.భూసురపల్లి వెంకటేశ్వర్లు, ప్రముఖ కవి గుండ్లపల్లి రాజేంద్ర ప్రసాద్, ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ డి. ధాత్రికుమారి, బిట్స్ విద్యా సంస్థలు చైర్ పర్సన్ బెల్లంకొండ విజయలక్ష్మి,గౌరవ అతిథులుగా కుర్రా ప్రసాద్ బాబు, మిడసలమల్లికార్జునరావు, డా.సంతవేలూరి కోటేశ్వరరావు, సంస్థ కార్యదర్శి సింహాద్రి జ్యోతిర్మయి ప్రతి సంవత్సరం కళామిత్రమండలి సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను గురించి సంక్షిప్తంగా వివరించారు. జాతీయ స్థాయి పురస్కారాలను అందుకున్న గ్రహీతల వివరాలను ఇలా వరుసగా వివరించారు. ఈ సభలో పురస్కార ప్రదాతలు మండువ పద్మలత, మండువ కమలా సుభాష్‌లు, కొలకలూరి విద్యాధర్ చక్రవర్తి, వి. ఝాన్సీదుర్గ, మహతి తన్నీరు బాలాజీ, వంకాయలపాటి జయలక్ష్మి, మేకల సీతారామిరెడ్డి, కరణం విమల, కోవెలకుంట్ల బాలకోటయ్య, ఓరుగంటి ప్రసాద్, జి.వి. శేషగిరి, బీరం అరుణ, అలంకారం విజయ్ కుమార్, పరాంకుశం కృష్ణవేణి తదితరులు పాల్గొని నిర్వహణ సహకారం అందించారు.

## పాములపాటిని సత్కరించిన ఎమ్మెల్యే దామచర్ల

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కమ్మవారి సేవాసంఘం అధ్వర్యంలో ఆదివారం జరిగిన కార్తీక వనభోజన మహోత్సవంలో మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ పాములపాటి మాధవప్రసాద్‌ను రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, కమ్మసోదరులు సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా నారా యణస్వామి దేవస్థానం, సమీపంలోని కాకతీయ కమ్మ అన్నదాన సత్రంను మరింత అభివృద్ధి చేసి భక్తులకు అన్నివసతులు కల్పించి భక్తజన అభిమా నాన్ని చూరగొనడానికి కమ్మ సోదరులు సమన్వయంతో కృషిచేయాలని సూచించారు.



## కూలిపోయిన చప్టా వంతెన




భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: బ్రిటిష్ కాలం నాడు నిర్మించిన భట్టిప్రోలు సమీపంలోని పురాతన సప్టా ఆదివారం సాయంత్రం కూలిపోయింది.భట్టిప్రోలు మండలంలోని వెల్లటూరు లాకుల నుండి పులిగడ్డవారి పాలెం వరకు 23.700 కిలోమీటర్ల పొడవునా పారుదలయ్యే ఈ సాగునీటి కాలువ కింద 31 వేల యకరాలు సాగుబడి అవుతూ ఉంటాయి.వెల్లటూరు లాకుల నుండి 452 క్యూసెక్కుల నీరు పులిగడ్డ వారి పాలెం వరకు ఉ న్న మాగాణి భూములకు సరఫరా అవుతూ ఉంటాయి. వెల్లటూరు లాకుల నుండి 2.4 నాలుగవ కిలోమీటర్ వద్ద భట్టిప్రోలు మెయిన్ డ్రయిన్ పై నిర్మించిన ఈ సప్టా కుప్పకూలిపోవడంతో వేమూరు,రేపల్లె నియోజకవర్గాలకు చెందిన పలు గ్రామాల రైతులు అయోమయంలో ఉన్నారు.ఆరుగాలం పండించిన వరి పైరు చేతికి అంది వచ్చే సమయంలో సాగునీరు అందకపోతే ఇబ్బందులకు ఎదుర్కొంటామని రైతులు ఆందోళన చెందుతున్నారు.రబి సీజన్లో సాగు చేసే జొన్న,మొక్కజొన్న,ఆరుతడి పంటలైన అపరాల పైర్లకు సాగునీరు అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుతం వరి పైరును కాపాడుకోవాలంటే భట్టిప్రోలు మెయిన్ డ్రైన్ నుండి 16వ కిలోమీటరు వరకు నీటిని పంపుల ద్వారా తోడి,అదేవిధంగా 16 కిలోమీటర్ వద్దనున్న రేపల్లె మెయిన్ డ్రైన్ నుండి నీటిని పంపుల ద్వారా 23వ కిలోమీటరు చివరి భూమి వరకు సాగునీరు అందించేందుకు వీలు ఉంటుందని ఈ ప్రాంత నిపుణులు తెలియపరుస్తున్నారు.కూలిన వంతెనను ఇరిగేషన్ ఈ ఈ మరియు ఎస్ సి.పి వెంకటేశ్వర్లు,డి ఈ.జి దీన్ దయాళ్,వెల్లటూరు జేఈ.ఎన్ సువర్చల తదితర అధికారులు పరిశీలించారు.

## 26న అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం జరపాలి



కంభం, మేజర్‌న్యూస్: నవంబర్ 26న అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం జరపాలి.( ఎం.ఆర్.పి.ఎస్ జిల్లా కార్యదర్శి కంభం మండలానికి చెందిన నేదరపల్లి జయరాజ్ డిమాండ్..మార్కాపురం డివిజన్ (ఎం.ఆర్.పి.ఎస్ )కార్యాలయంలో. భారతదేశం లో 75 సంవత్సరాల క్రితం 1949 నవంబర్ 26న అంబేద్కర్ రాజ్యాంగాన్ని అప్పటి భారత ప్రభుత్వం ఆమోదించమైనది బ్రిటిష్ పాలనలో 200 సంవత్సరాలు ఏళ్ల బానిస బతుకులు బతికిన భారతదేశాన్ని పాలించటానికి అంబేద్కర్ రాజ్యాంగం తప్పనిసరి అయింది ఆనాటి ప్రధాని నెహ్రూ సర్దార్ వల్లభాయ్ పటేల్ మౌలానా ఆజాద్ లాంటి వారికి అంబేద్కర్ తన రాజ్యాంగం ముసాయిదా అందించడం జరిగినది విభిన్న భాషలు సంస్కృతులు కులాలు, మతాలు ప్రాంతాలు కలిగిన భారతదేశాన్ని పాలించడానికి అనుకూలమైన రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపొందించారు ప్రపంచ దేశాల రాజ్యాంగాలను ఆవుపొసన పట్టిన భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించడానికి విదేశీ రాజ్యాంగ నిపుణులు కూడా మెచ్చుకున్నారు రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల్లో అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని పూర్తి చేయడం జరిగింది రాజ్యాంగాన్ని సరిగ్గా 75సంవత్సరాలక్రితం 1949నవంబర్ 26ఆమోదించిన రెండు నెలలకు అంటే జనవరి 26 1950 సంవత్సరంలో అమల్లోకి వచ్చింది అంబేద్కర్ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా భారతదేశ ప్రభుత్వం దేశమంతా ఉత్సవాలు జరుపుతున్నారు 2016లో మొట్టమొదటిసారిగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబేద్కర్ రాజ్యాంగ ఆమోద దినోత్సవం గుర్తించి దేశవ్యాప్తంగా ఆమోద దినోత్సవాన్ని నిర్వహించాలని సూచించింది కావున ప్రస్తుత రాష్ట్ర కూటమి ప్రభుత్వం నవంబర్ 26న రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పశ్చిమ ప్రకాశం ఎమ్మార్పీఎస్ డివిజన్ కార్యాలయం నుండి కోరారు.

# పంచాయతీ కార్యదర్శులను నియమించరా ?

- ఆరు గ్రామాలలో ఇంచార్జ్ కార్యదర్శులతో పరిపాలన
- గ్రామాల్లో పడకేసిన పారిశుద్ధ్యం, జ్వరాలతో మంచాన పడ్డ పల్లెలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండలంలో 20 గ్రామ పంచాయతీలు 24 గ్రామాలు ఉన్నాయి. అయితే 20 గ్రామపంచాయతీలో ప్రస్తుతం ఆరు గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు లేక గ్రామాలు కుంటుపడుతున్నాయి. అయితే ఇంచార్జ్ పరిపాలనతో పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపటంలో నిర్లక్ష్యం అయితే రెగ్యులర్ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు పక్క గ్రామాల్లో ఇంచార్జ్ అప్పగించడంలో రెగ్యులర్ గ్రామాల్లో పంచాయతీ తలుపులు తీసే నాథుడు కరువయ్యారు అందుకు నిదర్శనం రెడ్డిపాలెం గ్రామంలో పంచాయతీ తలుపులు గత మూడు రోజుల నుంచి తీయడం లేదని ఆ గ్రామ ప్రజలు చెబుతున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించగా మూడు గ్రామాలు ఇన్చార్జ్ పరిపాలన సాగుతున్నామని అందుకని తీలేని పరిస్థితుల్లో ఉన్నామన్నారు. అయితే ఎక్కడి చెత్త అక్కడే రోడ్లమీద పశువులను కట్టి వేయడం కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా గ్రామాల్లో చల్లడం లేదు గ్రామాలకు వెళ్లాలంటే ముక్కు మూసుకుని పోయే పరిస్థితి ఉంది. అయితే ఇంచార్జ్ పరిపాలనతో గ్రామాల్లో కుంటుపడుతున్నాయని విమర్శలు




వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఉన్న ఇన్చార్జిలు ఒకవేళ సెలవు పెడితే అప్పుడు మిగిలిన గ్రామాలు పరిస్థితి ఏమిటో అర్థం కావటం లేదని అధికారులు తలలు బాదుకుంటున్నారు. ప్రస్తుతం సీజన్ వ్యాధులు ప్రారంభం దశలో ఇంటికి ఒకరు చొప్పున జ్వరాలు సోకి ఉన్నాయి. అప్పటికి కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పైడిపాడు పచ్చగా కామేపల్లి గ్రామాలలో విష జ్వరాలు వ్యాపించడంతో వైద్య అధికారులు మెడికల్ క్యాంపులు కూడా పెట్టి ఉన్నారు. ఏది ఏమైనప్పటికీ గ్రామాలు కుంటుపడుతు న్నాయంటే పంచాయతీ కార్యదర్శులు లేకపోవడం ఈ మండలంలో ఆరు గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు లేకపోవడం ఇన్చార్జ్ పరిపాలన అప్పగించడంతో పంచాయతీ కార్యదర్శులు విధులు కూడా సక్రమంగా చేయలేని పరిస్థితిలో ఉన్నారు ప్రధానంగా గ్రామాలలో ఇంటి పనులు పలు రకాల సర్టిఫికెట్లు డెత్ సర్టిఫికెట్లు పంచాయతీ కార్యదర్శితో ముడిపడి ఉన్నాయి. ఆ గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు లేకపోవడంతో ఇంచార్జ్ పరిపాలనతో ఆయా గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది ఈ విషయంపై ఎంపీడీవోను రమణమూర్తి నివారణ కొరగా 6 గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు లేని మాట వాస్తమన్నారు. ఈ విషయాన్ని డిపిఓ దృష్టికి తీసుకువెళ్లామని తను ఏమి చేయలేని పరిస్థితిలో ఉన్నానన్నారు రెగ్యులర్ ఆరు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు నియమిస్తే విషయం డిపిఓ చేతుల మీదుగా ఉందని ఎంపీడీవో రమణమూర్తి వివరణ ఇచ్చారు.

# రైతు కార్మిక వ్యతిరేక విధానాల నిరసిస్తూ 26న ప్రదర్శనలు

రేపల్లె మేజర్ న్యూస్: రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా 26వ తేదీ ప్రదర్శనలను జయప్రదంచేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ కోరారు.ఆదివారం స్థానిక సి.ఐ. టి.యూ కార్యాలయం వద్ద కార్మిక,రైతు సంఘాలు ఆధ్వర్యంలో నవంబర్ 26 జిల్లా కేంద్రంలో ప్రదర్శనలు జయప్రదంచేయాలని కోరుతూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మణి లాల్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ,కార్పోరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ 13కేంద్ర కార్మిక సంఘాలు, 500 రైతు సంఘాలు సంయుక్తంగా జిల్లా కేంద్రాలలో నవంబరు 26 దేశవ్యాప్త నిరసనలు పిలుపులో భాగంగా బాపట్ల జిల్లా కేంద్రంలో పెద్దసంఖ్యలో



రైతులు, కార్మికులు పాల్గొని జయప్రదంచేయాలని పిలున్నిచ్చారు.మోడీప్రభుత్వం ముందు దేశవ్యాప్తంగా కార్మికులు,రైతులు పదేళ్లక్రితం పెట్టిన 15డిమాండ్లలో ఏఒక్క కోర్కెను మోడీ ప్రభుత్వ నెరవేర్చలేదని విమర్శించారు.మధ్యతరగతి ప్రజలు పన్నులు చెల్లించ లేక పేదరికంలోకి జారుకుంటు న్నట్లు, నివేదికలు తెలియజేస్తున్నాయని ,రైతులు,కార్మికులు మరింత పేదరికంలోకి నెట్టబడ డానికి మోడీప్రభు త్వ,ప్రజా వ్యతిరేక విధానాలే కారణ మని తెలియ జేశారు.ఇదే సందర్భంలో కార్పొరేట్లకు 12లక్షల కోట్ల రుణాలను మాఫీచేసి ప్రపంచ కుబేరుల స్థానంలో అదానీ, అంబానీలు ఎదగడానికి మోడీప్రభుత్వం నిస్సి గ్గుగా సహాయపడుతుం దన్నారు.రైతుల పంటలకు గిట్టుబాటుధర చట్టం చేయాలని,ఏ రంగంలో పనిచేసే కార్మికుడికైనా ధరలకు అనుగుణంగా కనీసవేతనం 26 వేలు చెల్లించాలని, పరిశ్రమలలో కార్మికుల జీవితాలకు భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. .ఈ కార్యక్రమంలో కార్మిక సిఐటియు,రైతు,కౌలురైతు సంఘాలు కే. ఆశీర్వాదం, కె.ఝాన్సీ,జె.ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## 26న జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆవలంబిస్తున్న విదానాలకు వ్యతిరేకంగా అఖిలపక్ష టియు సంయుక్త కిసాన్ మోర్చా రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 26న ఒంగోలులో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని ఆయా సంఘాల నాయకులు కోరారు ఆదివారం మండలంలోని అమ్మనబ్రోలు, చీర్వానుప్పలపాడు తదితరగ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా కన్వీనరు చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అయినా తమవిధానాల్లో ఎటువంటి మార్పులేదన్నారు రాష్ట్రంలో ఎన్‌డిఏ కూటమిలో ఉన్న తెలుగుదేశం, జనసేన ప్రభుత్వాలు అదే విధానాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నాయి. అటువంటి విదానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీ పనిదినాలు 200రోజులకు పెంచి 600 రూపాయల వేతనం ఇవ్వాలని జామా



యిల్, సుబాబుల్ రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని దుర్మార్గమైన 4లేబర్ కోడ్‌లను రద్దుచేయాలని, కనీసవేతనం 26వేలు అమలుచేయాలి అంగన్‌వాడీ ఆశ వర్కర్లకు మధ్యాహ్న భోజనం తదితరులకు వేతనం ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం జరిగే ధర్నాలో రైతులు, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కార్మికులు అందరు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు జె.జయంతిబాబు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్‌కె మాబు, చుండూరి శ్రీరామ్మూర్తి, టి.శ్రీకాంత్, రావెళ్ళ వెంకట్రావు, తదితరులు ఉన్నారు.

## ప్రజలు కమ్యూనిస్టులను బలపరిచే రోజు ఎంతో దూరంలో లేదు

బాపట్ల, మేజర్‌న్యూస్: పాలకవర్గాలు సృష్టించే దోపిడీ విధానాలకు విసిగిపోయి ప్రజలు కమ్యూనిస్టులను బలపరిచే రోజు ఎంతో దూరంలో లేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య అన్నారు. ఆదివారం పట్టణంలో పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయం సీతారాం ఏచూరి ప్రాంగణంలో జరిగిన సిపిఎం పార్టీ బాపట్ల పట్టణ పదవ సభకు గంగయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ సీనియర్ నాయకులు నూతల పార్టీ కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మహాసభలో గంగయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశ సంపదను అదానీ, అంబానీలకు దోచిపెడుతున్న కార్పొరేట్ కంపెనీల వంటి మతోన్మాద శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం తెచ్చిన స్మార్ట్ మీటర్ల విధానాన్ని చంద్రబాబు కొనసాగిస్తున్నారన్నారు. అది కూడా జిల్లా



కేంద్రమైన బాపట్లలో ప్రయోగాత్మకంగా చేపట్టడం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. పేదల సమస్యలు పరిష్కరించటం లో బిజెపి, టిడిపి, జనసేన, జగన్ ఒకే బాటలో పయనిస్తున్నారని విమర్శించారు. పాలకులు మారినా పేదల జీవనంలో మార్పు రాలేదన్నారు. ఆ దిశగా ప్రభుత్వాలు కృషి చేయడం లేదని విమర్శించారు. లౌకిక ప్రజాస్వామ్య శక్తులు బలపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## కాపులు ఐక్యంగా ఉండి విగ్రహ ఏర్పాటుకు కృషి చేయాలి: నరాలశెట్టి



బాపట్ల, మేజర్‌న్యూస్: పేరం గరుడా చలం నాయుడు విగ్రహ ఏర్పాటుకు రాబోయే రోజుల్లో కాపు సంఘం ఎంతో అవసరమన్నారు బాపట్ల మాజీ మున్సిపల్ ఇంచార్జ్ చైర్మన్ నరాల శెట్టి ప్రకాష్ రావు. కాపు వాన సమారాధన వేడుకలలో ఆయన మాట్లాడుతూ ఫెరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రం ఆ రోజుల్లో చెన్నై పట్నం నుండి మచిలీపట్నం వరకు రవాణా సంస్థ లేనప్పుడు దారిని పోయే బాటసారిలకు సేద తీరటానికి వసతి కల్పించుటకు భోజన ఏర్పాటుకు సత్రాన్ని నిర్మించారని బాపట్లకు ఎంతో పేరు ప్రతిష్టలు రావటనికి మూలం పేరం గరుడాచలం నాయుడు అని అన్నారు. కాపులు ఐక్యంగా ఉండకపోతే వెనుకబడిపోయి ఉంటారని బాపట్ల నడిబొట్టులో ఉన్నటువంటి స్థలం తూర్పు స్థలమని రహదారి ఏర్పడతానికి ఆయన దానం చేశారని అలాంటి క్రమంలో ఆయన పేరు మీద ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని అన్నారు. బాపట్లలో ఆర్ట్స్ కాలేజీ కి తొమ్మిది ఎకరాల 40 సెంట్లు స్థలం దానంగా ఇచ్చి ఎడ్యుకేషన్ సొసైటీ ఏర్పాటుకు కృషి కి వారి స్థలాలైనని బైలా ప్రకారం కాపులకు రెండు గవర్నింగ్ బాడీ మెంబర్ ఇవ్వాలని 10 శాతం పద విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని ఉందని అది ఆచరణలో కాకపోవడం విచారకర్మని అన్నారు. ఆర్టీసీకి రెండు ఎకరాలు టీటీడీ దేవాలయానికి ఎకరం ఆర్టీసీ ఉద్యోగుల కు 8 ఎకరాలు రాజకీయ నాయకులు దారాగత్తం చేశారని ఇలా చుట్టుపక్కల ప్రాంతమంతా అన్యక్రాంతమైందని ఇప్పటికీ కొంతమంది ఆక్రమించుకొని ఉన్నారని తొమ్మిది ఎకరాలు అందుబాటులో ఉందని కానీ కాపాడుకోవాల్సిన అవసరం ఉందని అది కాపులు ఐక్యతతోనే ఆచరణలోకి వస్తుందని తెలిపారు.